AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.31/ఎస్.పి/తెలంగాణ **తేది: 13-10-2020**

జిల్లా అధ్యక్షులు / కార్యనిర్వాహక అధ్యక్షులకు

ఆత్మీయ సాయిరాం!

## 5 సంవత్సరముల ప్రణాళిక ( 2020 డిశంబర్ – 2025 నవంబర్)

## అనుసరించవలసిన వ్యూహం :

పరిపూర్ణ మహావతార్ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి **95**వ జయంతి వేడుకలు అతి సమీపములో ఉన్న తరుణంలో, శ్రీవారి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సంసిద్ధం చేసుకోవలసిన 5 సంవత్సరముల ప్రణాళిక — వ్యూహం (2020 డిశంబర్ - 2025 నవంబర్) గురించి క్షుణ్ణంగా ఆలోచించ వలసిన సమయం ఆసన్నమైంది.

( అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమీష్ పాండ్య గారి సర్క్యులర్ సందేశం)

5 సంవత్సరముల ప్రణాళికలోని ఏదైన అంశము తయారు చేయుటకు ముందు తప్పక దృష్టిలో పెట్టుకోవలసిన మార్గదర్శక సూత్రములు :

1. భగవాన్ బాబా వారి దివ్య బోధలను తూ.చ. తప్పకుండా అమలు చేయుట ( దీనిలో ఎట్టి చర్చలకు అనుమతి లేదు).
2. శ్రీ సత్యసాయి సేవా సంస్థల సభ్యుల ఏకైక లక్ష్యం 'స్వీయ పరివర్తన' కాన, ప్రతి సభ్యుడు / సభ్యురాలు వ్యక్తిగతసాధన ముమ్మరం చేయుట.
3. శ్రీ సత్యసాయి సేవా సంస్థలలోని మూడు విభాగాలలో క్వాలిటీతో పాటు క్వాంటిటీని పెంచుటకు దృష్టిపెట్టుట.

- రెండవ పేజీ

4. ఇప్పటికే చేపట్టిన వివిధ సేవలలో పూర్తి తారాస్థాయి ఫలితములు వచ్చునట్లు శక్తి యుక్తులను కేంద్రీకరించుట (మరిన్ని క్రొత్త సేవా కార్యక్రమములు చేపట్టడం కంటే).
5. సంస్థాగతంగా చేస్తున్న ప్రతి కార్యక్రమం, కేవలం one man show అనగా ఒక్కరితో నిర్వహించడం కాక, అందరినీ కలుపుకొని చేయడం వలన స్వామి ఆనందిస్తారని గుర్తు పెట్టుకోవడం.
6. ప్రతి కార్యక్రమం ఒక సాధనా మార్గము కావాలి. స్వామి చరణముల చెంత సంపూర్ణ అర్పిత భావముతో, శరణాగతితో సమస్త కార్యక్రమములు నిర్వహించుట.

గమనిక : జిల్లా అధ్యక్షులు, కార్య నిర్వాహక అధ్యక్షులు కార్యక్రమ ప్రణాళికలు తయారు చేయు ముందు, అమలు చేయుటకు ముందు అఖిల భారత అధ్యక్షుల వారు ఇచ్చిన పై ముఖ్య మార్గ దర్శక సూత్రములకు అనుగుణంగా ఉన్నదా లేదా పరిశీలించుకోవాలి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్